

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
గురువారం | నవంబర్ 30 2023 | www.navatelangana.com



ఓటుకు వేళాయె..

- పోలింగ్‌కు సర్వం సిద్ధం
- ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్
- రంగారెడ్డి జిల్లాలో మొత్తం 8 నియోజకవర్గాలు
- బరిలో 209 మంది అభ్యర్థులు
- 35 లక్షల 23 వేల 219 మంది ఓటర్లు
- 3,453 పోలింగ్ బూతులు
- 15,212 మంది సిబ్బంది
- 521 సమస్యాత్మక కేంద్రాలు
- పకడ్బందీగా ఏర్పాట్లు
- అమలులో 144 సెక్షన్
- పోలింగ్ కేంద్రాలకు చేరిన ఈవీఎంలు, సిబ్బంది

ఓటుకు వేళ అయింది. తెలంగాణ దంగల్‌కు ఈసీ సర్వం సిద్ధం చేసింది. ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఉదయం 5 గంటల 30 నిమిషాలకు మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. 7గంటల నుంచి పోలింగ్ మొదలవుతుంది. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించారు. వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలలో ఉంటుంది. సెంటర్ల వద్ద పకడ్బందీ బందోబస్తు నిర్వహించనున్నారు. ఉమ్మడి రంగారెడ్డి వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లో బుధవారం ఎన్నికల సామాగ్రిని సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ ప్రక్రియను కలెక్టర్లు పర్యవేక్షించారు. పలు సలహాలు, సూచనలు చేశారు.

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా :

- వికారాబాద్ జిల్లాలో 4 నియోజకవర్గాలు
- మొత్తం ఓటర్లు 9 లక్షల 52 వేల 815 మంది
- 993 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- ఎన్నికలకు అన్ని ఏరాట్లూ చేసిన అధికారులు







పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి



- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం పరిశీలన
- అధికారులకు పలు సలహాలు, సూచనలు

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణరెడ్డి పోలింగ్ అధికారులకు సూచించారు. బుధవారం వికారాబాద్ మెరీనాట్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... పోలింగ్ విధులను నిర్వహించే అధికారులందరూ

మిగతా 2లో...

థర్మకోల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం

- ఎగిసిపడిన మంటలు
- మంటలు ఆర్పేందుకు ప్రయత్నిస్తున్న అగ్నిమాపక సిబ్బంది
- అదుపులోకి రాని మంటలు, ఇతర కంపెనీలకు వ్యాప్తి
- భయాందోళనలో పరిసర ప్రాంతాల ప్రజలు
- గగన్ పహాడ్ పారిశ్రామికవాడలో ఘటన

వార్త మెయిన్ పేజీలో...



ఉద్యోగులను పిలిచి..

వసతులు మరిచి



కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన బాత్‌రూంలు



సొమ్మసిల్లి పడిపోయిన ఉద్యోగి

- ఇబ్రహీంపట్నం పంపిణీ కేంద్రంలో వసతుల లేమి
- 2 వేల మంది ఎన్నికల సిబ్బందికి మూడు బాత్‌రూంలు
- పురుషులకు రెండు, మహిళలకు ఒకటి
- కాలకృత్యాలు తీర్చుకునేందుకు మహిళా ఉద్యోగుల ఇబ్బందులు

7లో...

c m y k

పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి



(మొదటి పేజీ తరువాయి)

సమిష్టిగా పనిచేసే పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్లిన వెంటనే తమ పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను సమకూర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే నోడల్ అధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున సిబ్బంది ఉదయం ఐదు గంటలకు కేంద్రాల్లో ఉండాలని తెలిపారు. ఉదయం 5-30 గంటలకు మాక్ పోలింగ్ కచ్చితంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. మాక్ అనంతరం సీఆర్సీ చేసి, వి ప్యాట్‌ల నుండి స్లిప్పులను తొలగించి మాక్ పోలింగ్ సర్టిఫికేటు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఉదయం ఏడు గంటలకు తప్పనిసరిగా పోలింగ్‌ను మొదలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ క్రమంలో రెండు గంటలకు ఒకసారి చొప్పున కచ్చితమైన రిపోర్టును ఇవ్వాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఏమైనా సమస్యలు ఉంటే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియలు ఏవైనా సందేహాలు ఉంటే ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్‌ను చదువుకుంటూ పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న వివిధ శాఖలు కూడా అప్రమత్తంతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు సుధాకర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మ, ట్రైనీ కలెక్టర్ అమిత్ నారాయణ, స్వీప్ నోడల్ అధికారి మల్లేశం, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, జడ్పీ డిప్యూటీ సీఈవో సుభాషిని, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సత్తయ్య పాల్గొన్నారు.

ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లతో ప్రేమ పదిలం

- అరుదైన ప్రేమ, ప్రత్యేక రిలేషన్ షిప్ కోసం ప్లాటినం గిఫ్ట్‌లు

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



వివాహం అనేది జీవితంలో మరుపురాని ఘట్టం. వివాహ బంధంతో ఒక్కటయ్యేందుకు యువతీ యువకులు ఉవ్విళ్లురుతుంటారు. ఈ అద్భు తమైన క్షణాలను అపురూపంగా మలుచుకునేందుకు 'పీజీఐ' ప్లాటినం లవ్ బ్యాండ్‌లు సిద్ధంగా ఉన్నాయి. ఈ శీతాకాలం వివాహాల కోసం ప్రత్యేక సేకరణ కలదు. ఈ అద్భుతమైన ప్లాటినమ్ బ్యాండ్‌లతో ఒకరికి ఒకరు సపోర్ట్‌గా ఉండవచ్చు. జ్ఞాపకాలను పదిలపర్చుకోవచ్చని ప్లాటినం బ్రాండెడ్ నిర్వాహ కులు తెలిపారు. అరుదైన ప్రేమను ప్లాటినమ్‌తో మరింత బలపర్చుకోవచ్చు. నక్షత్రాల నుంచి పుట్టిన ప్లాటినం రెండు బిలియన్ సంవత్సరాల క్రితం ఉల్క క్రాష్ ద్వారా భూమిపైకి వచ్చింది. ఈ విలువైన లోహం ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రదేశాలలో మాత్రమే ఉంది. ఇది బంగారం కంటే 30 రెట్లు అధికం. ఇది అద్భుత సమయాలలో మరింత ఆకర్షణ పెంచుతుంది. కపుల్స్ ప్రేమ తాలుకా బలానికి ప్రతిరూపంగా ఉం టుందన్నారు. సహజమైన తెల్లటి మెరు పు ఎప్పటికీ అలానే ఉంటుంది. జంటలు తమ జీవితంలో ఒకరికి ఒకరు మంచి సమయాల్లోనే కాకుండా కఠినమైన సమయాల్లో కూడా తమ మధ్య ఉన్న బంధాన్ని పదిలపర్చుకుం టారు. ప్లాటినం సహజసిద్ధమైన నాణ్యతను కలిగి ఉంటుంది. ఎందుకంటే, ఇది వజ్రాలు, ఇతర విలువైన రాళ్లతో ఉంటుంది. దాని సహజమైన తెలుపుతో ప్రకాశిస్తుంది. 95 శాతం స్వచ్ఛమైన, అరుదైన ప్లాటినమ్‌లో వేసిన ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ప్రేమకు చిహ్నం. ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు గౌరవించు కోవడం, ఒకరి విజయాలలో సంతోషించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం చాలా ముఖం. రిలేషన్ షిప్ ఎప్పుడూ ప్రత్యేకమైనదే. ప్రత్యేక క్షణాలను, వార్షికోత్సవాలను ప్రత్యేకంగా జరుపు కోవాలి. రిలేషన్ షిప్ ప్రయాణంలో ప్రతి మైలురాయి విలువైనది, ప్రతిష్టాత్మకమైనది. సంవత్సరం ఎండ్ అవుతున్నప్పుడు ఈ బంధాన్ని మరింత బలపర్చులోవాలి. అందుకు ప్లాటినం లవ్ బ్యాండ్‌ల తాజా సేకరణ ఎంచుకోవడం ఉత్తమ ఎంపిక అవుతుందని పేర్కొన్నారు.

ప్లాటినం లవ్ బ్యాండ్‌లు ఎదుటి వారి లోపాలలో గల అందాన్ని వెతికే మీ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తాయి. అందరూ పరిపూర్ణంగా ఉండాలని అనుకోవడం అత్యాశే అవుతుంది. అయినా ఒకరిని ఒకరు ప్రేమించుకోవాలని, అంగీకరించాలని తెలియజేసినట్లు అవుతుంది. ప్లాటినమ్.. వజ్రాలపై సురక్షితమైన పట్టుతో విలువైన లోహం. ప్లాటినం లవ్ బ్యాండ్‌లతో అరుదైన ప్రేమను గుర్తించండి. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రేమ ఒక శక్తిగా నిలుస్తుందని గ్రహించండి. మీరు గ్రహించిన క్షణంలో ఇక అన్ని ఆనంద క్షణాలే. ఈ లవ్ బ్యాండ్‌లు సమకాలీన డిజైన్‌తో గ్రీకు మూలాంశాలను మిళితం చేశాయి. ఇందులో మీ ప్రేమ హృదయంలో ఉన్న సత్యాన్ని సూచించే స్టడ్‌డెడ్ సెంటర్‌తో సహా 95 శాతం స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడింది. విలువైన ఆభరణాలలో అత్యున్నత ప్రమాణాలలో ఇది ఒకటి. ప్లాటినం నిజంగా అరుదైనది. ఈ ప్లాటినం లవ్ బ్యాండ్‌లు మీ ప్రేమను ఎంకరేజ్ చేయడంలో ముందుంటుంది. పీజీఐ ఇండియా ద్వారా ప్లాటినం డేస్ ఆఫ్ లవ్ భారతదేశంలోని ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్‌లలో అందుబాటులో ఉన్నాయి. అద్భుతంగా రూపొందించిన ప్లాటినం లవ్ బ్యాండ్‌ల క్యూరేటెడ్ ఎంపికను అందిస్తుందని తెలిపారు.

ఓటుకు వేళాయె..

(మొదటి పేజీ తరువాయి)

రంగారెడ్డి జిల్లాలో మొత్తం ఎనిమిది నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో 35 లక్షల 23వేల 219 మంది ఓటర్లు ఉన్నారు. వీరి కోసం మొత్తం 3,453 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 15,212 మంది సిబ్బందిని పోలింగ్ విధుల కోసం నియమించారు. 20 శాతం రిజర్వు సిబ్బం ది సైతం అందుబాటులో ఉంచారు.

ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను, ఒక దివ్యాంగుల బృందం, ఒక యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపిక చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి తండ్లాట..

జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో మొత్తం 209 మంది అభ్యర్థులు పోటీపడు తున్నారు. వీరిలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో పాటు బీఎస్పీ, ఇతర చిన్నా చితక పార్టీ అభ్యర్థులు, స్వతంత్రులు ఉన్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని భావించిన అభ్యర్థులు సర్వ శక్తులొడ్డుతున్నారు. పోలింగ్ బూతుల వారిగా ప్రత్యేక ఏజెంట్లను నియమించుకుని పార్టీకి పెద్దగా పట్టు లేని ప్రాంతాలపై దృష్టి సారించారు. ఆయా ప్రాంతాల్లోని ఓటర్లకు మద్యం, నగదును ఎరగా చూపుతున్నారు. పట్టణ సెగ్మెంట్లలో ఓటుకు రూ.2 వేల వరకు చెల్లిస్తున్నారు. గ్రామీణ నియోజకవర్గాల్లో ఇంటికి ఒక ఫుల్ బాటిల్, ఓటుకు రూ.వేయి వరకు చెల్లిస్తున్నారు. రిజర్వ్ స్థానాల్లోని అభ్యర్థులు కూడా ఈ ఖర్చుకు ఏమాత్రం వెనుకాడటం లేదు.

నిఘా సంస్థల కళ్లుగప్పి..

ముఖ్యంగా ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు హెూరాహెూరీగా తలపడుతున్నారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో విస్తృత ప్రచారం



నిర్వహించారు. ఢిల్లీ నేతలను గల్లికి పిలిపించి, వారితో బహిరంగ సభలు, రోడ్ షోలు చేయించారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. అభ్యర్థుల రోజు వారి ఎన్నికల ఖర్చులను వైన్స్ వ్యాపారులు, పెట్రోల్ బంకుల నిర్వాహకులు, రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారులు సమకూర్చారు. ఎన్నికల కమిషన్, నిఘా అధికారుల కళ్లుగప్పి.. ఈ పంపకాలకు తెరతీశారు. భద్రతా యంత్రాంగం కూడా ఈ మద్యం, నగదు ప్రవాహాన్ని నియంత్రించలేక పోతోంది. పోలీసులు ప్రధాన రహదారుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. అయితే వాహనాల్లో వచ్చి పోయే వారిని మాత్రమే వారు చెక్ చేస్తున్నారు. మిగిలిన వారిని వదిలేస్తున్నారు. పోలీస్ చెక్‌పోస్టులు ఉన్న ప్రాంతాలను వదిలేసి కాలిబాట మార్గంలో గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. వీరిలో కొంత మంది ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలకు చేతికి చిక్కుతుండగా, మరికొంత మంది గుట్టుగా పనికానిచ్చేసి పోతున్నారు.

బయటి వ్యక్తులతో పంపకాలు

స్థానిక కేడర్‌తో నగదు, మద్యం పంపకాలు జరిపితే ప్రత్యర్థి పార్టీలకు దొరికి పోతామనే భయంతో మెజార్టీ అభ్యర్థులు తమ సంస్థల్లో పని చేసే ఉద్యోగులతో ఈ పని కానిచ్చేస్తున్నారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల జాబితాను వారి చేతికిచ్చి నగదు పంపకాలకు తెరలేపారు. ఒక్కో ఓటరు ఇంటికి చేరుకుని పోలింగ్ స్లిప్పుతో పాటు నగదును చేతిలో పెడుతున్నారు. ఫలానా అభ్యర్థికే ఓటు వేయాల్సిందిగా సూచిస్తున్నారు. ఓటర్లు కూడా ఇదే అవకాశంగా తీసుకుంటున్నారు. అభ్యర్థుల బంధువులు, సొంతూళ్లకు చెందిన వారు ఆయా మండల కేంద్రాల్లోని ఫాంహౌసులు, లాడ్జీల్లో మకాం వేసి కూర్చొన్నారు. నిజానికి మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమల్లోకి వచ్చింది. కానీ అభ్యర్థుల తరపు బంధువులు, స్నేహితులు, వ్యాపార భాగస్వాములు ఇవేవీ లెక్క చేయడం లేదు.



ఎన్నికల ఏర్పాట్లు ఇలా :

రంగారెడ్డి జిల్లా :

మొత్తం నియోజకవర్గాలు	: 8
పోలింగ్ బూతులు	: 3, 453
మొత్తం ఓటర్లు	: 35, 23, 219
పురుషులు	: 18, 22, 366
మహిళలు	: 16, 99, 600
థర్డ్‌జెండర్స్	: 454
ఎన్ఆర్ఐలు	: 207
సర్వీసు ఓటర్లు	: 592
పోటీలో ఉన్న అభ్యర్థులు	: 209
పోలింగ్ సిబ్బంది	: 15,212
వీవీ ప్యాడ్స్	: 5,389
కంట్రోల్ యూనిట్లు	: 5, 483
బ్యాలెట్ యూనిట్లు	: 6,961
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు	: 521

(రాజేంద్రనగర్‌లో 119, మహేశ్వరంలో 83, శేర్ లింగంపల్లిలో 37, చేవెళ్లలో 58, కల్వకుర్తిలో 66, షాద్‌నగర్‌లో 48)

వికారాబాద్ జిల్లా :

వికారాబాద్ జిల్లాలో మొత్తం 4 నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ ఉన్నాయి.

తాండూర్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2 లక్షల 28, 515మంది ఓటర్లు ఉన్నారు. అందులో స్త్రీలు లక్షా 17 వేల 259 ఓట్లు ఉన్నాయి. పురుషులు లక్షా 11 వేల 246 ఓట్లు ఉన్నాయి. తాండూరులో 269 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

పరిగి నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 59 వేల 422 మంది ఓటర్లు ఉన్నారు. అందులో లక్ష 28 వేల 250 మంది మహిళా ఓటర్లు, లక్ష 31 వేల 163 మంది పురుష ఓటర్లు, 9 మంది ఇతరులు ఉన్నారు. 305 పోలింగ్ బూతుల గాను 165 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు.

కోడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం మొత్తం ఓటర్లు 2 లక్షల 36 వేల 625 మంది సాధారణ ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,17, 303, స్త్రీలు 1,19,310, ఇతరులు 12 మంది, 164 సర్వీస్ ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 275 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

వికారాబాద్ నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 28వేల 253 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో మహిళలు లక్ష 14వేల 321 మంది, పురుషులు లక్ష 13వేల 919 మంది ఉన్నారు. ట్రాన్ జెండర్స్ 13 మంది ఉన్నారు. పోలింగ్ కేంద్రాలు 284 ఉన్నాయి. 397 వీవీ ప్యాడ్స్ ఏర్పాటు చేశారు.

నియోజకవర్గాలు-ఓటర్లు

నియోజకవర్గం	ఓటర్లు	కేంద్రాలు
ఇబ్రహీంపట్నం	3,27,657	319
మహేశ్వరం	5,46,713	511
రాజేంద్రనగర్	5,82,114	535
శేరిలింగంపల్లి	7,32,587	622
చేవెళ్ల	2,62,084	298
కల్వకుర్తి	2,41,898	262
షాద్‌నగర్	2,36,392	252
ఎల్బీనగర్	5,93,774	570
వికారాబాద్	2,28,253	284
తాండూర్	2,28,515	269
పరిగి	2,59,422	165
కొడంగల్	2,36,625	275
మొత్తం	44,76,034	4,362





గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్న అభ్యర్థులు

నవతెలంగాణ-శంకర్‌పల్లి

గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు ప్రణాళికలు రచిస్తున్నారు. 28 సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల ప్రచారం ముగియడంతో అభ్యర్థులు అనుచర గణాన్ని రంగంలోకి దింపి ఓటర్లను ఆకర్షించేందుకు యత్నిస్తున్నారు. చివరి అస్త్రాలను ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నారు. పోలింగ్ ముందు రోజు అంటే 29వ తేదీ రాత్రి ఓటర్లకు డబ్బులు చేరవేసేందుకు అనేక కసరత్తులు చేస్తున్నారు. అధికారులు, పోలీసులు కలిసి, అనేక మార్గంలో తరలించిన సొమ్ము ఇప్పటికే బూత్ స్థాయిలో ఆయా అభ్యర్థులకు చేరినట్టు సమాచారం. బూత్ స్థాయి నాయకుల ద్వారా పక్కా ప్రణాళిక ప్రకారం డబ్బు పంచేలా రంగం సిద్ధం చేసుకుంటున్నారు. నగదు పంపిణీలో అభ్యర్థులు చాలా తెలివిగా వివరిస్తున్నారు. పక్క ప్రణాళిక ప్రకారం గ్రామాల పట్టణాలతో తమ అనుచరులకు ఇప్పటికే నగదు చేరవేశారు. యువజన సంఘాలు మహిళా సంఘాలపై దృష్టి సారించారు. ఆయా సంఘాల్లో ఎన్ని ఓట్లు ఉన్నాయి, లెక్కపెట్టి ఓటరుకు 500 నుంచి 1000 రూపాయలు ఇస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలో పలువురు అనుచరులకు కార్యకర్తలకు పెద్ద మొత్తంలోనే ముడుతున్నట్టు తెలుస్తుంది ఓట్లు తనకే పడతాయని నమ్మకం ఉన్న చోట కులాలవారిగా, ఓట్ల సంఖ్యను బట్టి పంచుతున్నట్టు సమాచారం. అంతేకాకుండా గ్రామాల్లో కమిటీలకు క్రీడా సామాగ్రి అందిస్తున్నారు. అభ్యర్థులు ఊహిస్తున్నది ఒకటి కాగా క్షేత్రస్థాయిలో మెజార్టీ మరోలా ఆలోచిస్తున్నారు. ఎవరు ఎంత ఇచ్చినా తీసుకుని, నచ్చిన వారికి ఓటేయాలని భావిస్తున్నట్టు తెలుస్తుంది. రాజకీయ విశ్లేషకులు దీనికి ఉదాహరణకు ముందు ఉంచుతున్నారు. ఇటీవల అన్ని పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ అధినేతలతో నియోజకవర్గంలో బహిరంగ సభలు నిర్వహించారు. మొదలుకొని రాష్ట్ర జాతీయస్థాయి నేతలు హాజరయ్యారు. అభ్యర్థులు సభలు విజయవంతమే లక్ష్యంగా భారీ సంఖ్యలో ప్రజలను రప్పించారు. అయితే కార్యకర్తలు తప్ప, జనాలు ఎవరు కూడా ఉచితంగా సభలకు రాలేరు. సభలకు వచ్చిన జనాలకు రూ.300 నుంచి రూ.500 వరకు కూలి ఇవ్వడంతో పాటు రవాణా సౌకర్యం కూడా కల్పించారు. ఒకరోజు బీఆర్ఎస్ జెండా పట్టుకుని సభకు వెళ్లిన వారే మరో రోజు కాంగ్రెస్ జెండాలు పట్టుకుని సభకు వెళ్లారు దీనిలో సామాన్య ప్రజలను తప్పు పట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే రెక్కాడితే గానీ డొక్కాడనీ కూలీలకు ఇచ్చిన డబ్బులు దినసరి కూలిగా భావిస్తున్నారు. ఎన్నికల రోజు ఎలాగూ పని ఉండదు కనుక అభ్యర్థులు ఇచ్చే డబ్బులను కూలి కింద పనికి పరిగణించే వారికి నియోజకవర్గంలో లెక్కలేదు. కానీ ఓటు మాత్రం వారు అనుకున్న వారికి వేస్తారనటంలో ఏలాంటి సందేహమూ లేదు. అయితే ఓటు ఎవరికి వేసినా డబ్బులకు ఆశపడకుండా వచ్చిన వ్యక్తికి ఓటు వేయాలని మేథావులు విజ్ఞప్తి చేస్తున్నారు. 30వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల పోలింగ్ ఉండటంతో ప్రజలందరూ తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని ఎన్నికల కమిషనర్ తెలిపారు.

అంగరంగ వైభవంగా అయ్యప్ప మహా పడిపూజా మహోత్సవం

- మీగడీ చెన్నకేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం



నవతెలంగాణ-కందుకూరు

కందుకూరు మండల కేంద్రంలో నవారు బాల్‌రెడ్డి కల్యాణ మండపంలో బుధవారం మీగడీ చెన్నకేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో 18 మెట్టు శ్రీ అయ్యప్ప మహా పడిపూజా మహోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వరహించారు. అనంతరం గురు స్వామి, అయ్యప్ప దాసన్ కేశవ్ గురు స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమార్ గురుస్వామి, మీగడి రవీందర్ గురుస్వామి, కర్నాటి ప్రభాకర్ గురు స్వామితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం



నవతెలంగాణ-షాబాద్

షాబాద్ మండలంలో గురువారం నిర్వహించే ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేసుకున్నారు. మండలంలో పోలింగ్ బూతులు 54, ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఐదుగురు చొప్పున 270 మంది సిబ్బంది ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ చిన్నప్పలనాయుడు తెలిపారు. బుధవారం పోలింగ్ సిబ్బంది షాబాద్ మండలంలో ఈవీఎంలను, బ్యాలెట్ పత్రాలను సరి చూసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ యాదయ్యగౌడ్ తెలిపారు.

ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధం

- మండల వ్యాప్తంగా 59 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- ఓటు వినియోగించుకోనున్న 57,841 వేల మంది
- మండల రిటర్నింగ్ సహాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి
- సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా 144 సెక్షన్ అమలు
- నేడు ఉదయం 7 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఓటేసే అవకాశం

నవతెలంగాణ-యాచారం

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నేడు నిర్వహించే నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్టు రిటర్నింగ్ సహాయ అధికారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలు 59 పోలింగ్ స్టేషన్‌ల్లో ఏర్పాటు చేశామని చెప్పారు. 59 బూతుల్లో 57,841 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. రిటర్నింగ్ అధికారి అన్ని పోలింగ్ బూతులను ఏర్పాట్లను పరిశీలించారు. నేడు ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. పోలింగ్ బూత్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లను చేశామని వివరించారు.

మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు :

నేడు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉందని సీఐ సైదయ్య తెలిపారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తును ఏర్పాటు చేశామని అన్నారు. ఓటర్లంతా పోలీసులకు సహకరించాలని కోరారు. అందరూ ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా ఉండాలని పేర్కొన్నారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ సైదయ్య తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
గురువారం | నవంబర్ 30 2023 | www.navatelangana.com

ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

- ఎంపీవో తేజ్ సింగ్



నవతెలంగాణ-మంచాల

మండలంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తైనట్టు ఓటర్లు తమ ఓట్లను నిర్భయంగా వినియోగించుకోవాలనీ ఎంపీవో తేజ్ సింగ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా మండలంలో మొత్తం 45 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రజలు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు తమ ఓట్లను నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు.

పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

- నేడు ఉదయం 7 గంటల నుంచి 5 వరకు ఓటు వేసే అవకాశం
- నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 5,46,577
- మహేశ్వరం నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ బూతులు 511
- పోలింగ్ కేంద్రాలకు పంపిన ఈవీఎంలు 542
- ఎన్నికల అధికారి సూరజ్ కుమార్





నవతెలంగాణ-కందుకూరు

నేడు పోలింగ్ ఉండటంతో ఎన్నికల అధికారులు ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మహేశ్వరం నియోజకవర్గం ఎన్నికల అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియ గురువారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమవుతుందని, అన్ని పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని, పూర్తి స్థాయిలో ఎన్నికల సామాగ్రితో పంపించినట్టు తెలిపారు. బుధ వారం ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న ఓటింగు, డిసెంబర్ 3న కౌంటింగ్ జరుగుతోందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజక వర్గం సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో కౌంటింగ్ ఉంటుందన్నారు. ఓటింగ్ అనంతరం ఈవీఎంలను ఇక్కడ భద్రపరచడం జరుగుతుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ బూతులు 511 ఉన్నాయన్నారు. ఈవీఎంలు 542 పోలింగ్ కేంద్రాలకు పంపించినట్టు తెలిపారు. 3,300 మంది ఎన్నికల సిబ్బందిని కేటాయించినట్టు తెలిపారు. నియోజక వర్గం లో మొత్తం ఓటర్లు 5,46,577 ఉండగా అందులో పురుషులు 2,81,203, మహిళలు 2,65,307 ఓటర్లు ఉన్నారన్నారు. సరూర్ నగర్ మండలంలో 1,25,788, బాలాపూర్ మండలంలో 3,03,804, మహేశ్వరం మండలంలో 65,945, కందుకూరు మండలంలో 51,040 ఓటర్లు ఉన్నారు. పోలింగ్ బూతులు సరూర్‌నగర్‌లో 133, బాలాపూర్ మండలంలో 245, మహేశ్వరం మండలంలో 72, కందుకూరు మండలంలో 61, పోలింగ్ బూతులు ఉన్నాయి. ఇబ్రహీంపట్నం పటేల్ గూడలో మహేశ్వరం నియోజకవర్గం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, కల్వకుర్తి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు.



షార్ట్ సర్క్యూట్‌తో కిరాణా షాపు దగ్ధం

- బాధితునికి రెండు లక్షల ఆస్తి నష్టం
- ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితులు, స్థానికుల విజ్ఞప్తి

నవతెలంగాణ-మాడ్గుల

షార్ట్ సర్క్యూట్ కారణంగా కిరాణా దుకాణం కాలి బూడిదైన ఘటన మండల పరిధిలోని నాగిళ్ల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడ్డేమోని కుమార్ 12 ఏండ్లుగా గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మూసి ఉన్న షాపుల్లో నుంచి పొగ రావడంతో గమనించిన స్థానికులు షాపు నిర్వాహకుడు కుమార్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న బాధితుడు షాపు తెరిచి చూడగా షాపు లోపల ఉన్న అన్ని సమాన్ తో పాటు ఫ్రిడ్జ్, కౌంటర్ మొత్తం కాలి బూడిదైపోయాయి. వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న వారు కరెంటు మీటర్ నుంచి వైర్లను తొలగించి మంటలను ఆర్పేశారు. షాపులో ఉన్న రూ.20 వేల నగదుతో పాటు కిరాణా సామాను అంతా, ఫ్రిడ్జ్ మొత్తం కాలిపోయి రెండు లక్షల నష్టం వాటిల్లినట్టు వారు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్ 12 ఏండ్లుగా కిరాణా షాపుతో జీవనోపాధి పొందుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని షాపు మొత్తం కాలిపోవడంతో ఎలా బతకాలి అంటూ రోధించారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు కుమార్‌తో పాటు గ్రామస్తులు కోరారు.



చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల అసెంబ్లీ సమరానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లోని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్టు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సామాగ్రితో నిర్ణీత పోలింగ్ కేంద్రాలకు అధికారులు, సిబ్బంది బుధవారం బయలు దేరారు. ఎన్నికలకు సంబంధించి చేవెళ్ల మండల కేంద్రంలోని ఫారా ఇంజినీరింగ్ కళాశాలలో ఈవీఎం బాక్సులు, ఇతర పోలింగ్ సామాగ్రిని సిబ్బందికి అందజేశారు. చేవెళ్ల రిటర్నింగ్ అధికారి సాయిరాం ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బందికి కేటాయించడానికి ఇచ్చిన బ్యాలెట్ పత్రాలను సరిచూసి వారికి అందజేశారు. పోలింగ్ సామగ్రి సక్రమంగా ఉందా లేదా అని పరిశీలించుకుని అంతా కలిసి బస్సులో ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు పోలింగ్ సిబ్బంది సిద్ధమై, బస్సులో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. పోలింగ్ ప్రక్రియ గురువారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమవుతుందని, అన్ని పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో ఎన్నికల సామాగ్రితో తరలించినట్టు తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికలకు గట్టి బందోబస్తు

అసెంబ్లీ ఎన్నికలు సక్రమంగా నిర్వహణకు పోలీసు బలగాలను సిద్ధం చేసినట్టు చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికలకు పకడ్బందీగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతవరణంలో జరిగేలా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేస్తునట్టు వివరించారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన భద్రత కల్పిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల నియమావలికి విరుద్ధంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మద్యం డబ్బు పంపిణీలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై ఫిర్యాదుల అందితే సందర్శించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,62,005, పురుషులు :1,32,631, స్త్రీలు 1,29,370, ఇతరులు :04, సర్వీస్ ఓటర్స్ :74, మొత్తం పోలింగ్ కేంద్రాలు :298, సీసీ కెమెరాలు ఔట్ సైడ్ :178, సీసీ కెమెరాలు ఇన్ సైడ్ :81, లొకేషన్లు :172, వీ వీ ఫ్యాట్లు :417, బీయూ :372, సీ యూ :372, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ :చేవెళ్ల,

రిసివింగ్ సెంటర్ : లార్డ్స్ ఇంజినీరింగ్ కాలేజీ, రాజేంద్రనగర్, గతంలో 2018 పోలింగ్ పర్సెంటేజ్ : 78.69 నమోదయింది.









5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వికారాబాద్

గురువారం | నవంబర్ 30 2023 | www.navatelangana.com



ఎన్నికలకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-కోట్‌పల్లి

కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 7 గంటలకు పోలింగ్‌ను మొదలవుతుందని వారు తెలిపారు.

నేడు పోలింగ్

- ఎన్నికలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి
- ఓటు హక్కును వినియోగించుకోనున్న 2,59,422 మంది ఓటర్లు
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయ కుమారి
- ఎన్నికలకు భారీ బందోబస్తు











నవతెలంగాణ-పరిగి

అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పరిగి నియోజకవర్గ బరిలో 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ముఖ్యంగా ప్రధాన పార్టీల మధ్య పోటీ నెలకొన్నప్పటికీ ఎవరు గెలుస్తారని విషయంపై సర్వత ఆసక్తి నెలకొంది. పరిగి నియోజకవర్గంలోని పరిగి, దోమ, పూడూర్, కుల్కచర్ల, చౌడపూర్, మమదాబాద్, గండిడ్ మండలాల్లోని ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు అధికారులు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏరాట్లూ చేశారు. పరిగి నియోజకవర్గంలో మొత్తం 2,59,422 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1,28,250 మంది మహిళా ఓటర్లు, 1,31, 163 మంది పురుష ఓటర్లు, 9 మంది ఇతరులున్నారు. పరిగి మండలంలో 55, 735, దోమ మండలంలో 41,901, గండిడ్ మండలంలో 31048, మహమ్మదాబాద్ మండలంలో 29,145, కుల్కచర్ల మండలంలో 36,276, చౌడపూర్ మండలంలో 23,638, పూడూరు మండలంలో 41679 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం పరిగి పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియంలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు ఉదయం నుండి పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. ఈ సందర్భంగా పోలింగ్ సంబంధించిన సామాగ్రిని, ఈవీఎంలను తీసుకొని రూట్‌ల వారీగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లిపోయారు.

ఓటు వేసేందుకు తరలివస్తున్న ఓటర్లు

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న యువత, ఉద్యోగులు బస్సుల్లో వాహనాల్లో భారీగా తరలి వస్తున్నారు. బొంబాయి, పూనే ప్రాంతాలకు వలస వెళ్లిన కూలీలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భారీగా తరలివస్తున్నారు.

అన్ని ఏర్పాట్లూ పూర్తి



పరిగి నియోజ కవర్గంలో అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పా ట్లూ పూర్తి చేసాం. 305 పోలింగ్ బూతుల గాను 165 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. 22 రూట్లు ఏర్పాటు చేసి బస్సు సౌకర్యం కల్పించామన్నారు. ఎన్నికల్లో పి వోలు 305, ఏపీవోలు 305, ఓపీఓలు 610, మైక్రో అబ్జర్వర్ 45, సెక్టోరల్ ఆఫీసర్ 22 మంది, రూట్ ఆఫీసర్‌లు 22 మంది, వెబ్ కాస్టింగ్ 225 మంది, దాదాపు 2,000 మంది సిబ్బంది ఈ ఎన్నికల విధుల్లో పాల్గొన్నారని తెలిపారు. పోలింగ్ కేం ద్రంలో ఏర్పాట్లను చూసేందుకు నోడల్ ఆఫీసర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేం ద్రాల్లో తాగు నీటి సదుపాయం, టాయిలెట్స్, టెంట్లు, వికలాంగులు, వృద్ధులకు వీల్‌చైర్స్, ర్యాంపులు, కరెం టు సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసే విధం గా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామన్నా రు. ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు.

- విజయకుమారి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి

భారీ బందోబస్తు



అసెంబ్లీ ఎన్నికల సందర్భం గా భారీ బందో బస్తు ఏర్పాటు చేశా మని తెలిపారు. ఎన్నికల సందర్భం గా 144 సెక్షన్ విధిం చామని, 144 సెక్షన్ రేపు రాత్రి 12 గంటల వరకు కొనసాగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వరకు ఎవరు రానివ్వకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం. 12 గ్రామాలను సమస్య త్మకంగా గుర్తించి ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి మండలానికీ ఒక సీఐ, ఇద్దరు ఎస్ఐలతో పాటు స్ట్రైకింగ్ పోర్షన్ కూడా అందిస్తున్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి మానిటరింగ్ చేస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని, ఎన్నికల నియమ, నిబంధనలను పాటించాలని సూచించారు. ఎవరూ ప్రలాభాలకు గురికాకుండా శాంతియుతంగా ఓటు హక్కును వినియోగిం చాలని కోరారు.

- వెంకటరామయ్య, సీఐ

పోలింగ్ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి







- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- సమస్యలుంటే నోడల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి
- మాక్ పోలింగ్ కచ్చితంగా నిర్వహించాలి

నవతెలంగాణ-పరిగి

పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పరిగి మినీ స్టేడియంలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ విధులను నిర్వహించే అధికారులందరూ సమిష్టిగా పనిచేసి పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్లిన వెంటనే తమ పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలనూ సమకూర్చుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే నోడల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున సిబ్బంది ఉదయం 5 గంటలకు కేంద్రాల్లో ఉండాలని తెలిపారు. ఉదయం5-30గంటలకు మాక్ పోలింగ్ కచ్చితంగా నిర్వహించాలని సూచించారు. మాక్ అనంతరం సీఆర్సీ చేసి, వీ ప్యాట్‌ల నుండి స్లిప్పులను తొలగించి మాక్ పోలింగ్ సర్టిఫికేటు రాయాలన్నారు. ఉదయం 7 గంటలకు తప్పనిసరిగా పోలింగ్‌ను మొదలు పెట్టాలని సూచించారు. పోలింగ్ శాతాన్ని 2 గంటలకు ఒకసారి చొప్పున కచ్చితమైన రిపోర్టును ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఏమైనా సమస్యలుంటే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలు ఏవైనా సందేహాలుంటే ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్‌ను చదువుకుంటూ పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న వివిధ శాఖలు కూడా అప్రమత్తంతో విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో పరిగి రిటర్నింగ్ అధికారి విజయ కుమారి, డీవైఎస్ఓ హనుమంతరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికలు

- అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- గ్రామాలకు ఈవీఎంలతో బయలు దేరిన ఎన్నికల సిబ్బంది
- తాండూరులో 269 పోలింగ్ కేంద్రాలు
- 54క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తింపు
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- ఎన్నికలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు







నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు అధికారులు అన్ని రకాలుగా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలో 54 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గుర్తించి అక్కడ గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. తాండూరులో ఎన్నికల కోసం ఆర్టీసీ బస్సులు ఉపయోగించుకున్నారు. బస్సుల్లో ఎన్నికల సిబ్బందితో పాటు ఎన్నికల ఈవీఎం, సీవీ, బీయూ, వీవీప్యాట్‌లను తరలించేందుకు 23 రూట్లల్లో బస్సులను వినియోగిస్తున్నారు. పట్టణ కేంద్రంలోని సెయింట్ మార్క్స్ పాఠశాల ఆవరణలో తాండూరు నియోజకవర్గ అధికారి ఎన్నికల సిబ్బందికి ఈవీఎంలను అందజేశారు. ఎన్నికల కోసం నియోజకవర్గంలో వివిధ శాఖల అధికారులు ఎన్నికల్లో పాల్గొంటున్నారు. బుధవారం మధ్యాహ్నం నుండి ఈవీఎంలను తీసుకుని వారికి కేటాయించిన గ్రామాలకు ఎన్నికల సిబ్బంది బయలు దేరారు. తాండూరు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2 లక్షల 28515 మంది



ఓటర్లున్నారు. అందులో స్త్రీలు 1 లక్షా 17 వేల 259 ఓట్లున్నాయి. పురుషులు 1 లక్షా 11 వేల 246 ఓట్లున్నాయి. తాండూరులో స్త్రీ ఓట్లే అధికంగా ఉన్నాయి. ఈసారి పోలింగ్ శాతం పెరిగే అవకాశాలున్నాయి. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తాండూరు నియోజకవర్గంలో సుమారు 500 మంది పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నేడు ఉదయం 7 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగనుంది.





ప్రజలు ఆసక్తితో ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. కుల్కచర్ల మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని తోరణాలతో ముస్తాబు చేశారు.

నవతెలంగాణ-కుల్కచర్ల

అసెంబ్లీఎన్నికలకు పకడ్బందీగా పోలీసు బందోబస్తు

- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ
- తాండూరు డీఎస్పీశేఖర్ గౌడ్

నవతెలంగాణ-తాండూరు



తాండూరు నియోజకవర్గంలో జరిగే అసెంబ్లీ ఎన్నిక లకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ అన్నారు. ఎన్నికల సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేం దుకు పకడ్బందీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. ఎన్నికల పోలింగ్ వద్ద ఎలాంటి ఆవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా అవసరమైన ఏర్పాట్లు ఏర్పాటు చేశారన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. స్టాటికల్ సర్వేలైన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఆర్మీ ఫోర్స్ ఎన్నికల్లో పనిచేస్తారని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. తాండూరు నియోజకవర్గంలోని 54 సమస్యాత్మక పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేశామన్నారు. సీసీ కెమెరాల నిఘా ఉంటుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యే వరకు పోలీసు సిబ్బంది, ప్రత్యేక బలగాలు విధుల్లో ఉంటాయన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశాం

- తహసీల్దార్ రవీందర్ దత్తు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తహసీల్దార్ రవీందర్ దత్తు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు.అందుకు సం బంధించిన ప్రకటనను బుధవారం విడుదల చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం (48) పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో నేడు జరిగే పోలింగ్ కేంద్రాలకు అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లను పూర్తీ చేసినట్టు తెలిపారు. ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటర్ల ముసాయిదా జాబితా 2023 ప్రకారం గతంలో 139 పోలింగ్ స్టేషన్ లు ఉండగా, ప్రస్తుతం 24 పోలింగ్ కేంద్రాలు అదనంగా పెరిగాయని, దీంతో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 163కు చేరిందన్నారు. మండల పరిధిలో మొత్తం 1,60, 7,452 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 85, 101, మహిళలు 82,320, థర్డ్ జెండర్ 31 మంది ఉన్నారని ఆయన వివరించారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది





నవతెలంగాణ- కొడంగల్

కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన డీఆర్సీ కేంద్రం నుంచి ఈవీఎంలు, వీవీ ప్యాట్లు, ఇతర సామాగ్రి తీసుకొని పోలింగ్ అధికారులు పోలీస్ బందోబస్తు నడుమ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బుధవారం సాయంత్రం చేరుకున్నారు. పోలింగ్ గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ బరిలో నిలిచాయి.

కొడంగల్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రదేశాలు

72 కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం,275 పోలింగ్ కేంద్రాలు, మొత్తం ఓటర్లు 236625 మంది సాధారణ ఓటర్లు, పురుషులు 117303, స్త్రీలు 119310, ఇతరులు 12 మంది, 164 సర్వీస్ ఓటర్లు, 13 మంది అభ్యర్థులు బరిలో, ఎన్నికలలో పాల్గొన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయుటకు నాలుగు కేంద్రాల యందు సదుపాయం కల్పించారు, సెక్టర్ అధికారులుగా 29 మంది నియమితులైనారు. 1300 మంది ప్రెసిడెంట్, అసిస్టెంట్ ప్రెసిడెంట్, అదనపు పోలింగ్ అధికారులను నియమించారు. డిస్ట్రిబ్యూషన్ పంపిణీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీకి 200 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 6 టీములు, స్టాటిక్ సర్వేలేన్స్ నాలుగు టీములను 24 గంటలు నియోజకవర్గంలో ఏర్పాటు చేశారు. మాడల్ కోడ్ మానిటరింగ్ చేయుటకు ప్రతి మండలంలో ఒక్కొక్క టీను నియోజకవర్గంలో ఏర్పాటు చేశారు. 146 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. 90 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్ నియమించారు. నియోజకవర్గంలో ఎన్నికల సిబ్బందిని తరలించేందుకు 36 బస్సులను ఇతర వాహనాల ద్వారా సౌకర్యం కల్పించి వాహనాల అన్నిటికీ జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. కోడంగల్ నియోజకవర్గంలో 12 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 5 మహిళా, 5 మోడల్, ఒకటి యూత్, ఒకటి వికలాంగులు, నియోజకవర్గంలో వికలాంగులైన ఓటర్ల రవాణాకు వీల్ చైర్లను ఏర్పాటు చేశారు. ఐడీని ప్రతి ఓటర్ తమ ఓటర్ ఐడీకార్డు, ఈసీఐ గుర్తించిన ఏదైనా 10 కార్డులతో ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీస్ సిబ్బందితోపాటు కేంద్ర బలగాలు బందోబస్తు నిర్వహిస్తున్నాయి. పోలింగ్ కేంద్రానికి ఒక ఎస్సైతో పాటు తొమ్మిది మంది సిబ్బందిని కేటాయించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలన్నీటిని కొడంగల్ మండల తహసీల్దార్ కార్యాలయానికి అనుసంధానం చేశారు. ఓటరును ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు అడ్డుకట్ట వేసేందుకు నియోజకవర్గంలోని 24 గంటల పాటు తనిఖీలు నిర్వహించనున్నారు.

ఉద్యోగులను పిలిచి..వసతులు మరిచి



- **ఇబ్రహీంపట్నం పంపిణీ కేంద్రంలో వసతుల లేమీ**
- **2వేల మంది ఎన్నికల సిబ్బందికి మూడు బాత్రూములు**
- **పురుషులకు 2, మహిళలకు 1**
- **కాలకృత్యాలు తీర్చుకునేందుకు మహిళా ఉద్యోగుల ఇబ్బందులు**

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద కనీస వసతులు మరిచారు. సుమారు 2000 మంది ఉద్యోగులకు 3 మరుగుదొడ్లు మాత్రమే ఏర్పాటు చేశారు. వాటిలో రెండు మరుగుదొడ్లు పురుషులకు కేటాయించగా, ఒక్కటి మాత్రమే మహిళలకు కేటాయించారు. మహిళలు ఉద్యోగులు తమ కాలకృత్యాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎన్నికల అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంగళపల్లి సమీపంలో ఉన్న సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల క్రికెట్ మైదానంలో ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 2000 మందికి పైగా ఉద్యోగులు ఈ ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. వీరిలో సుమారు 200లకు పైగా పోలీసు సిబ్బంది ఉన్నారు. వీరిలోను మహిళా కానిస్టేబుల్స్ ఉన్నారు. ఇదిలా ఉంటే ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించిన ఉద్యోగులు 2వేల మందిలో సుమారు 500నుండి 600 మందికి పైగా మహిళా ఉద్యోగులు విధుల్లో ఉన్నారు. కాగా పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రానికి వచ్చిన ఉద్యోగులకు ఇక్కడి నుంచి బయలుదేరే వరకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల నిర్వహకులపై ఉంది. సరైన భోజనం, కాలకృత్యాలు తీర్చుకునేందుకు మరుగుదొడ్ల ఏర్పాటు, విశ్రాంతి తీసుకునేందుకు టెంట్లతో పాటు సామియలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అయితే కనీస వసతులైన మరుగుదొడ్ల ఏర్పాటు విషయంలో ఎన్నికల సిబ్బంది నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని చెప్పొచ్చు. 2000 మంది వరకు ఉన్న ఉపాధ్యాయులకు కేవలం మూడు మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. వాటిలో రెండు మరుగుదొడ్లు పురుషులకు కేటాయించగా ఒక్క మరుగుదొడ్డి మాత్రమే మహిళా ఉద్యోగులకు కేటాయించారు. వాటిని ఉపయోగించుకునేందుకు స్త్రీ పురుష ఉద్యోగులు ఇద్దరు ఇబ్బందులకు ఎదుర్కొన్నారు. ప్రధానంగా మహిళా ఉద్యోగులకు కేటాయించిన కేవలం ఒకే ఒక మరుగుదొడ్డిని ఉపయోగించుకోలేక పరిసరాలకు వెళ్లి కాలకృత్యాలు ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మహిళా ఉద్యోగులు గుంపులు గుంపులుగా వెళ్లి కాలకృత్యాలు తీర్చుకోవడం ఆందోళన కలిగించింది. కనీసం మహిళా ఉద్యోగులు అత్యవసర పరిస్థితి కూడా ఏర్పాటు చేయాలని దుస్థితిలో ఎన్నికల సిబ్బంది ఉండడం పట్ల మహిళా ఉద్యోగులు ఆందోళన గురయ్యారు. పురుషుల కోసం కేటాయించిన



మరుగుదొడ్లు సైతం ఉపయోగించుకోలేకపోయారు.

ప్రమాదకరంగా విద్యుత్తు కనెక్షన్


పంపిణీ కేంద్రానికి అమర్చిన విద్యుత్తు కనెక్షన్ ప్రమాదకరంగా ఏర్పడింది. అతుకుల కలెక్షన్లతో షాకు తలిగే ప్రమాదం ఉండడంతో పోలీసులు భయాందోళనల మధ్య విధులు నిర్వహించారు. అతుకుల కనెక్షన్‌కు టేపును బిగించకుండా ప్లాస్టిక్ కవర్ చుట్టారు. ప్లాస్టిక్ కవర్ కలి పొగలు వస్తున్నడంతో పోలీసులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే నిర్వాహ కులకు సమాచారం ఇచ్చినా లైట్ గా తీసుకున్నారు. పోలీసులు అక్కడి నుంచి పక్కకు జరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

భోజనం వసతులు అంతంతే..

ఎంతో దూరం నుంచి ఉదయం 10 గంటలకే ఎన్నికల సిబ్బంది పరికరాల పంపిణీ కేంద్రానికి చేరుకున్నారు. మధ్యాహ్నం మూడు గంటల వరకు సమయం పట్టే అవకాశం ఉన్నందున మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. అయితే కేవలం వారికి పప్పు కర్రీ, ఎగ్ కర్రీ, మజ్జిగ, సాంబార్ ఏర్పాటు చేసిన సంగం మంది భోజనం చేసే వరకే అయిపోయింది. చేసిలేక పప్పుతో సరిపుచుకున్నారు. కనీస వసతులతో పాటు భోజనాన్ని కూడా సరిగా ఏర్పాటు చేయడం పోవడం పట్ల ఉద్యోగుల అసహనం వ్యక్తం చేశారు.



పోలింగ్‌కు సర్వం సిద్ధం





నేడు జరిగే పోలింగ్ అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికలకు సంబంధించిన సామాగ్రిని అధికారులకు అందజేశారు.

నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి















భారీ బందోబస్తు విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు





సొమ్మసిల్లిన ఎన్నికల ఉద్యోగి

- హుటా హుటినా 108లో తరలింపు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం ఎన్నికల పరికరాల పంపిణీ కేంద్రంలో ఓ ఉద్యోగి తీవ్ర జ్వరంతో అస్వస్థతకు గురయ్యారు. అక్కడే సొమ్మసిల్లి పడిపోయారు. అతన్ని వెంటనే 108లో ప్రాథమిక చికిత్స అందించి ఆస్పత్రికి తరలించారు. అందుకు సంబంధించిన వివరాలు.. సరూర్‌నగర్ మండలం ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు వెంకటేష్ రెండు, మూడురోజులుగా తీవ్ర జ్వరంతో బాధ పడుతున్నారు. ఆయన ఎన్నికల విధుల్లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజవర్గంలో డ్యూటీ వేశారు. అప్పటికే తీవ్ర జ్వరంతో ఉన్న అతను ఎన్నికల అధికారుల దృష్టికి తన ఆరోగ్య పరిస్థితిని తీసుకువచ్చారు. అయితే కొద్ది సేపు ఆగాలని, మరొకరికి విధుల్లో నియమించి పంపిస్తామని చెప్పారు. దాంతో అతను అక్కడే వేచి ఉన్నాడు. ఈ క్రమంలో ఆరోగ్యం క్షీణించి వేదిక ముందే సొమ్మసిల్లి పడిపోయాడు. దాంతో వెంటనే తోటి ఉద్యోగులు తేరుకుని అక్కడే ఉన్న 108 వాహనంలో వైద్య సిబ్బంది వైద్య పరిక్షలు నిర్వహించారు. అనంతరం వనస్థలిపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.





- రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్
- సీవీఆర్‌లో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం పోలింగ్ పరికరాల పంపిణీ
- పోలీస్ సిబ్బందికి తగు సూచనలు

నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి



అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహన్ సూచించారు. ఎన్నికల విధుల్లో పోలీసులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శించవద్దని చెప్పారు. సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న పోలింగ్ పరికరాల పంపిణీ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల విధుల్లోని పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎన్నికల సిబ్బందితో పోలీసు అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. పోలింగ్ పరికరాల పంపిణీ కేంద్రం నుంచి పోలింగ్ స్టేషన్ వరకు ఈవీఎంల తరలింపు, ఓటింగ్ అనంతరం స్ట్రాంగ్ రూమ్‌కి తరలింపు విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. అందుకు అందజేసిన గైడ్‌లైన్స్ ప్రకారం నడుచుకోవాలన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటున్న కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి చిన్న ఘర్షణలు చోటు చేసుకున్న వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అదనపు బలగాలను పంపించి ఎప్పటికప్పుడు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించే విధంగా చూస్తామని సూచించారు. ఉదయం ఐదున్నర గంటలకే మాక్ పోలింగ్ ప్రారంభం కానుందన్నారు. అప్పటికే పోలీసు సిబ్బంది విధుల్లో చేరాలని సూచించారు. ఉదయం వేళలో ఓటింగ్ వేసేందుకు ఓటర్లు కేంద్రాలకు వచ్చే అవకాశాలున్నాయని, అందుకు వారందరినీ క్యూలైన్‌లో నిలబెట్టే బాధ్యత కూడా పోలీసులు తీసుకోవాలని చెప్పారు. నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని అన్నారు. ఆయన వెంట మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఇబ్రహీంపట్నం ఏసీపీ కేఎస్ రావు, ఇబ్రహీంపట్నం సీఐ గోవిందరెడ్డి తదితర పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారు.

ఓటు వేస్తేనే..ప్రశ్నించే హక్కు



- ఓటు హుక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి
- జిల్లా కలెక్టర్ భారతి హెూలీ కేరి
- భారత రాజ్యాంగం ఓటు హక్కును కల్పించింది
- జిల్లాలో 1541 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు
- అర్బన్ నాలుగు స్థానాల్లో 60 శాతం, మరో 4 స్థానాల్లో 60శాతం వెబ్ కాస్టింగ్
- మైక్రో అబ్జర్వర్ల ద్వారా ఓటింగ్ సరళి పర్యవేక్షణ
- పోలింగ్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు

నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జిల్లా కలెక్టర్ భారతి హెూలీకేరి జిల్లా ప్రజలకు సూచించారు. ఓటు వేస్తేనే ప్రశ్నించే హక్కుంటుందని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంగళ పల్లిలోని సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల పోలింగ్ పరికరాలను ఎన్నికల సిబ్బందికి అందజేశారు. ఈ కేంద్రాన్ని ఆమె సందర్శి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 3453 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్టు చెప్పారు. అదనంగా 84 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 1500కు మించి ఉన్న ఓటర్లకు అదనంగా అదనంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పటికే ఎన్నికల సిబ్బందికి అన్ని రకాల శిక్షణను పూర్తి చేసి సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించనున్నామన్నారు. జిల్లాలో 8 నియోజకవర్గాల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నందున అర్బన్ ప్రాంతాలైన నాలుగు నియోజకవర్గాల్లో 100శాతం వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణ చేయను న్నామని తెలిపారు. మరో నాలుగు నియోజక వర్గాల్లో 60శాతం వెబ్ కాస్టింగ్ చేయను న్నామని చెప్పారు. ఇది ఇలా ఉంటే 1541 కేంద్రాల సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించా మన్నారు. ఇక్కడ అదనంగా మైకో అబ్జర్వర్లను ఏర్పాటు చేసి నేరుగా జిల్లా కేంద్రం నుంచి పర్యవేక్షించడం జరుగుతుందని వివరించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీతో పాటు పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పించామని చెప్పారు. గతంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 20శాతం నుంచి 25శాతానికి మించి అయ్యేది కాదన్నారు. ఎన్నికల కమిషన్ నూతన విధాన ద్వారా ఈ సారి ఓటింగ్ శాతం పెరిగిందన్నారు. మంగళవారం నాటికి జిల్లాలో 6105 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వేయించుకున్నారని తెలిపారు. మంగళవారం ఒక్కరోజే 2700 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారని వివరిం చారు. పోస్టల్ బ్యాలెట్‌కోసం దరఖాస్తు చేసుకుని ఓట్లు వేయని వారికి తమ సొంత నియోజకవర్గాల్లో ఓటు వేసేందుకు ఈ నెల 28న మరో అవకాశాన్ని కల్పించామని వివరించారు. ఈ నేపథ్యంలోనే 2700 మంది ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్, డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి ఎన్నికల సిబ్బంది ఉన్నారు.





